http://www.agnidharanews.com

# అగ్నిధార

విశాల నిప్పు కణిక

శుక్రవారం 14 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


# డీలిమిటేషన్‌పై పోరాటం



- బీజేపీ కుట్ర పూరితంగానే దక్షిణాది రాష్ట్రాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోంది
- నియోజకవర్గాల పునర్విభజన ఉద్యానికి మద్దతు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దక్షిణాదిలో బీజేపీకి ప్రాధాన్యత ఉండటం లేదు
- అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు
- ఇది డీలిమిటేషన్ కాదు.. దక్షిణాది పరిధి తగ్గించే ప్రయత్నం
- బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు చెన్నైలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న సమావేశానికి వెళ్లే ప్రయత్నం చేస్తాం

న్యూఢిల్లీ

భారత దేశంలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన ఉద్యానికి మద్దతు ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కుట్ర పూరితంగానే దక్షిణాది రాష్ట్రాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలు కదలాలని పిలుపునిచ్చారు. మార్చి 22న జరిగే దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి రావాలని రేవంత్ రెడ్డిని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు వ్యక్తిగతంగా లేఖలు రాశారు. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన ప్రతినిధుల బృందం ఆయా సీఎంలతో సమావేశమై ప్రత్యేకంగా ఆహ్వానించనుంది. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు మంత్రి టి.కె.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఢిల్లీలో కలిశారు. తమిళనాడు సీఎం తరఫున సభకు ఆహ్వానించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టంపై చర్చించారు. దీనిపైనే చర్చించేందుకు 22న జరిగే - మిగతా3లో



## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

కేంద్ర మంత్రి జైశంకర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి

వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలి

తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలి

ఢిల్లీ

తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం రేవంత్ కోరారు. తెలంగాణ రైజింగ్‌ను - మిగతా3లో



## మావోయిస్టుల లొంగుబాటు

- 17 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గంగులూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయిన మావోయిస్టులు
- లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి

# స్పీకర్‌పై అవిశ్వాసం... బీఆర్ఎస్ నిర్ణయం



- తెలంగాణలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది
- ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని సూచిస్తోంది
- లేకుంటే అవిశ్వాసం పెట్టేందుకు వెనుకాడబోం
- ఉదయం నుంచి తెలంగాణ అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి

హైదరాబాద్

తెలంగాణలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని సూచిస్తోంది. లేకుంటే అవిశ్వాసం పెట్టేందుకు వెనుకాడబోమని ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రకటించారు. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఉదయం నుంచి తెలంగాణ అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం సభ ప్రారంభమైన తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడారు. మొదట కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్‌కు స్పీకర్ అవకాశం ఇచ్చారు. ఈ చర్చలో మాట్లాడిన జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేశారు. జగదీష్ రెడ్డి విమర్శలను తిప్పి కొట్టిన అధికార పక్షం - మిగతా3లో



## 144 కోట్లు దాటిన భారత జనాభా


- మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు
- పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయి
- 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు.
- తాజాగా విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి జనాభా నిధి




## చంద్రయాన్-4కి మార్గం సుగమం!

- విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో!
- అంతరిక్షలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు
- వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు.
- ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయం

## ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు



ఫిబ్రవరి 22వ తేదీన ప్రమాదం

నాలుగు రోజుల క్రితం ఒక మృతదేహం గుర్తింపు

ఏడుగురిని గుర్తించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు

## రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు

- కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది
- అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు
- అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం
- జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా.



హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన అనంతరం నెక్లెస్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సభ్యులు మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేస్తే స్పీకర్ గారిని వారిని - మిగతా3లో

# దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా..

**న్యూఢిల్లీ :** దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం. ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**భారత్‌లోని 13 కాలుష్య నగరాలు**

బైర్నీహట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.
ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.
ముల్లన్‌పూర్ (పంజాబ్)
ఫరీదాబాద్ (హర్యానా)
లోనీ(ఉత్తరప్రదేశ్)
న్యూఢిల్లీ
గురుగ్రామ్(హర్యానా)
గంగానగర్(రాజస్థాన్)
గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)
భివాడీ(రాజస్థాన్)
ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)
హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)
నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊూ సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

**కాలుష్యానికి కారణాలు..**

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:
వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.
పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.
పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.
నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.
వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ఆర్టిఫిషియల్ హార్ట్‌తో 100 రోజులు

**న్యూఢిల్లీ :** వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు.తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడ లేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఆఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఆఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు.




దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.

# చంద్రయాన్-4కి మార్గం సుగమం!

హోలీ పండుగకు ముందు ఇస్రో దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. స్పాడెక్స్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అన్‌డాక్ చేసినట్లు ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. ఇస్రో గతేడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ విజయవంతం కావడంతో స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4 తదితర మానవ అంతరిక్ష కార్యకలాపాలకు మార్గం సుగమం కానున్నది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయమన్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలు అద్భుతంగా డీ డాకింగ్ జరిగాయన్నారు. ఇది భారత్ స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్‌లో ప్రతిష్టాత్మకమైన మిషన్‌లకు ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ మిషన్లు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 16న భాతర్ తొలిసారిగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. తొలిసారిగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టింది. ఇందులో ఇస్రో ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసింది. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ ఘనత సాధించింది. ఇస్రో త్వరలోనే భారీ ప్రయోగాలను చేపట్టబోతున్నది. ఈ ప్రయోగాల కోసం తప్పినసరిగా డాకింగ్ టెక్నాలజీ అవసరం. ఈ క్రమంలోనే ఇస్రో గతేడాది డిసెంబర్ 30న రెండు ఉపగ్రహాలను




పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్ సహాయంతో ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఏడాది జనవరిలో స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండు ఒక్కదానికొకటి దగ్గరగా తీసుకువచ్చి.. ఆ తర్వాత డాకింగ్ ప్రక్రియను ఇస్రో పూర్తి విజయవంతంగా పూర్తి చేసింది.

## 144 కోట్లు దాటిన భారత జనాభా



**న్యూఢిల్లీ :** పంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా గుర్తింపు ఉన్న భారత్‌లో జనాభా రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. 150 కోట్లవైపు వేగంగా దూసుకెళ్తోంది. మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు అవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనా వేసింది. ఈమేరకు తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈమేరకు పేర్కొంది. ఈ నివేదికలో ఇంకా చాలా ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయని తెలిపింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17 కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి అంచనా వేసింది. 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగినట్లు తెలిపింది. ఇక చైనా 142.5 కోట్ల జనాభాతో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.ఇక ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో యువ జనాభా పెరిగింది. జనాభాలో 14 ఏళ్లలోపు వారు 24 శాతం మంది ఉన్నారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న టీనేజర్లు 17 శాతం ఉండగా, 10 నుంచి 24 ఏళ్ల మధ్య యువత 68 శాతం ఉంది. ఇక 65 ఏళ్లు దాటిన వారి జనాభా కేవలం 7 శాతంగా ఉంది. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉండడం దేశ అభివృద్ధికి అనుకూల అంశం.ఇక భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగాయని ఐక్యరాజ్య సమితి తెలిపింది. అందుకే ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో పురుషుల సగటు ఆయుష్షు 71 ఏళ్లు ఉండగా, మహిళల ఆయుష్షు 74 ఏళ్లుగా ఉందని వివరించింది.మొత్తంగా ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం భారత్‌లో జనాభా పెరుగుతున్నా.. దేశంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా మెరుగవుతున్నాయి. ఆరోగ్య రంగం మెరుగుపడుతోంది. ఆయుష్షు పెరుగుతోంది. శిశు మరణాలూ తగ్గుతున్నాయి. ఇవన్నీ శుభసూచకమే అని భారతీయులు అభిప్రాయపడుతున్నారు. భారత జనాభా 150 కోట్లకు చేరిన తర్వాత.. తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## మావోయిస్టుల లొంగుబాటు




**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. గంగుళూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన 17 మంది మావోయిస్టుల్లో 9 మందిపై 24 లక్షల రివార్డ్ ఉందని ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. గంగుళూరు ఏరియా కమిటీ డీవీసీఎం దినేష్ మొడియం దంపతులు లొంగిపోయారు. 2025లో ఇప్పటి వరకూ 65 మంది మావోయిస్టులు లొంగిపోయారని..137 మందిని అరెస్టు చేశాం. 56 మంది వేర్వేరు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

## పర్యావరణ సదస్సు కోసం పచ్చటి చెట్లను నరికేస్తున్న బ్రెజిల్

**అతిథుల రాకపోకల కోసం చెట్లను కొట్టేసి రోడ్డు నిర్మాణం**

**అమెజాన్ అటవీ ప్రాంతంలో సమిట్ కోసం బ్రెజిల్ ఏర్పాట్లు**

**సదస్సు ఉద్దేశానికి విరుద్ధంగా ప్రవర్తించడంపై వెల్లువెత్తుతున్న విమర్శలు**



పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఉద్దేశించిన సదస్సు కోసం బ్రెజిల్ ప్రభుత్వం పచ్చటి చెట్లను నరికిస్తోం ది.. పచ్చదనం పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పే సదస్సు కోసం ఏర్పాట్లు చేస్తూ అదే పచ్చదనాన్ని తొలగిస్తోంది. విరివిగా మొక్కలు నాటాలని ప్రపంచానికి సందేశం ఇచ్చే సదస్సు కోసం ఇలా అడవులను నాశనం చేస్తూ ఏం చెప్పాలనుకుంటోందని బ్రెజిల్ పై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెజాన్ అడవులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. వాతావరణంలోని కర్బన ఉద్గారాలను గ్రహించి భూమి వేడెక్కకుండా చూడటంలో, జీవవైవిధ్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో కీలకమైన అమెజాన్ అడవులను ధ్వంసం చేయడంపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 30న బ్రెజిల్ లో క్లైమేట్ సమిట్ జరగనుంది. ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 50 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారుల అంచనా. భూమి మీద నానాటికీ పెరిగిపోతున్న ఉద్గారాలు, కాలుష్యంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రపంచానికి చాటి చెప్పడమే దీని ఉద్దేశం. ఈ సదస్సు నిర్వహణ కోసం బ్రెజిల్ ఇప్పటికే ఏర్పాట్లు మొదలుపెట్టింది. ప్రతినిధుల బస, రాకపోకలు, సమిట్ వేదిక కోసం అమెజాన్ అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేసిన ప్రభుత్వం.. అక్కడ ప్రతినిధుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతినిధుల రాకపోకలు సాఫీగా సాగేందుకు, ట్రాఫిక్ చిక్కుల నుంచి తప్పించుకోవడానికి కొత్తగా ఓ రోడ్డును నిర్మిస్తోంది. ఇంతవరకూ బాగానే ఉన్నా.. రోడ్డు నిర్మాణం కోసం వందలాది పచ్చని చెట్లను నేలమట్టం చేయడంపై ఇంటా బయటా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కొత్త రోడ్లు తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారవచ్చని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రెజిల్ తీరు వాతావరణ సదస్సు అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉందని మండిపడుతున్నారు. 'పర్యావరణ సదస్సును అమెజాన్ అడవుల్లో నిర్వహిస్తున్నాం నిజమే కానీ, అమెజాన్ అడవుల కోసం కాదు కదా" అంటూ ఆ దేశ అధ్యక్షుడు సమర్థించుకున్నారు.

# డీలిమిటేషన్‌పై పోరాటం

-మొదటిపేజీ తరువాయి

దక్షిణాదిలోని కీలక నేతలను ఆహ్వానిస్తున్నట్టు డీఎంకే బృందం తెలిపింది. డీఎంకే ప్రతినిధులతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాదిలో బీజేపీకి ప్రాధాన్యత ఉండటం లేదని అన్నారు. అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇది డీలిమిటేషన్ కాదని... దక్షిణాది పరిధి తగ్గించే ప్రయత్నమని ఆరోపించారు. బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు చెన్నైలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న సమావేశానికి వెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. పార్టీ కేంద్ర నాయకత్వం అనుమతి తీసుకొని వెళ్లే అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఏమన్నారంటే" బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టేది డీలిమిటేషన్ కాదు. దక్షిణాది పరిధిని కుదించడమే. దీన్ని మేం అంగీకరించబోం. నార్త్‌తో పోలిస్తే మేం చాలా పన్నులు కడుతున్నాం. చాలా కంపెనీలు ఉన్నాయి. ఆంత్రపెన్యూర్లు కూడా అక్కడే ఎక్కువ ఉన్నారు. అందుకే దక్షిణాదికి వ్యతిరేకంగా కేంద్రం కుట్రలు చేస్తోంది. అక్కడ బీజేపీ విస్తరణకు అవకాశం ఇవ్వడం లేదు. కేరళ, తమిళనాడు, కర్ణాటక తెలంగాణలో వాళ్లు అధికారంలో లేరు. రాలేరు. అందుకే దీన్ని సెటిల్ చేయడానికి ఇప్పుడు డీలిమిటేషన్ అంటూ కుట్ర చేస్తున్నారు. " అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలను తిప్పికొట్టేందుకు అందర్నీ ఏకం చేయడం అవసరం. అందులో భాగంగా స్టాలిన్ ఏర్పాటు చేసిన మీటింగ్‌ను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి కీలకమైన మీటింగ్‌కు హాజరవ్వాలని కాంగ్రెస్ ప్రాథమికంగా అంగీకరించింది అన్నారు. కేంద్ర నాయకత్వం నుంచి అనుమతి తీసుకొని అధికారికంగా ప్రకటన చేస్తామని తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతో దీనిపై చర్చించాలని నిర్ణయించామన్నారు రేవంత్ రెడ్డి. అందుకే అన్ని పార్టీలను ఆహ్వానించి అఖిలపక్షం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు వెల్లడించారు. స్టాలిన్ ఏర్పాటు చేసే మీటింగ్‌కు వెళ్లే లోపు తెలంగాణలో అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. ఈ సమస్య ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదన్నారు. దక్షిణాదిలో ఉండే ప్రజలందరికీ నష్టం కలిగించే ప్రక్రియని అందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ఇష్యూ పార్టీలకు అతీతంగా స్పందించాల్సిన సమస్యగా అభివర్ణించారు. అందుకే పార్టీలకు అతీతంగా అందర్నీ ఆహ్వానిస్తామన్నారు రేవంత్. దక్షిణాదిలో ఉన్న బీజేపీ నేతలను కూడా పిలుస్తామన్నారు. తెలంగాణ బీజేపీ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం భట్టి, మాజీ మంత్రి జానారెడ్డికి చెప్పినట్టు సీఎం తెలిపారు. ఆయన కూడా దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం గళమెత్తాలని



సూచించారు. మార్చి 22న జరిగే మీటింగ్ తర్వాత పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని రేవంత్ తెలిపారు. దీనికి నాయకత్వం వహిస్తున్న స్టాలిన్‌ను ప్రోత్సహిద్దామని రేవంత్ పిలుపునిచ్చారు.

**నిర్మలమ్మను చూసి నేర్చుకోండి**

బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంటలు ఎండిపోయినా, ప్రజల ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారని మండిపడ్డారు. గురువారం ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. పలు అంశాలపై మాట్లాడారు. తొలుత ఎమ్మెల్సీ టికెట్ల వ్యవహారంపై మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు అమలు చేసి చూపిస్తున్నామని గుర్తు చేశారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అందులో భాగంగానే అద్దంకి దయాకర్, విజయ శాంతి, శంకర్ నాయక్‌లకు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చామన్నారు. చాలామందికి డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చిన విషయాన్ని వివరించారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న ఆయన, తాను ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు.కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారని మనసులోని మాట బయపెట్టారు సీఎం. కానీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు సీఎం. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందన్నారు. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణలో ఏప్రిల్లో మూడు రోజులపాటు భారత్ సమ్మిట్ నిర్వహించాలని అనుకుంటున్నాము.ఏప్రిల్‌లో మూడు రోజులపాటు తెలంగాణలో భారత్ సమ్మిట్ నిర్వహించాలని అనుకుంటున్నామని తెలిపారు సీఎం. దీనికి 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానించామని, అందుకు విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలన్నారు. అందుకోసమే విదేశాంగ శాఖ మంత్రిని కలిసినట్టు తెలిపారు.ఈనెల 22న చెన్నైలో ఏర్పాటు చేసిన సమావేశానికి తమను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు సీఎం. డీలిమిటేషన్ కారణంగా జరిగే నష్టం, భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించడానికి రమ్మని అడిగారని గుర్తు చేశారు. పార్టీ అనుమతి తీసుకున్న తర్వాత ఆ సమావేశానికి హాజరవుతామన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర పన్నుతున్న కుట్రను తిప్పికొట్టడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తమిళనాడుకు వెళ్లేలోపు తెలంగాణలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇది పార్టీలకు అతీతంగా స్పందించాల్సిన విషయమన్నారు. త్రీ భాషా విధానంపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు సీఎం రేవంత్. దీనికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్ మా వైఖరి చెబుతామన్నారు.

# స్పీకర్‌పై అవిశ్వాసం... బీఆర్ఎస్ నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

అసలు విషయలపై మాట్లాడాలని సూచించారు. ఇలా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నడిచింది. ఇంతలో స్పీకర్ మరోసారి జగదీష్ రెడ్డికి మాట్లాడే ఛాన్స్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సభ మీది కాదని అందరిదీ అని అన్నారు. "ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని అనడంతో దుమారం రేగింది. జగదీష్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మరోసారి మండిపడింది. స్పీకర్‌ను ఉద్దేశించి అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించింది. దళితులంటే గౌరవం లేదని అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్షంలో కూర్చొందని ఎద్దేవా చేశారు. జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. స్పీకర్ను దూషించేలా జగదీష్ రెడ్డి సహా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని మండిపడ్డారు. ఇంతలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతల తీరును తప్పుపట్టారు. జగనదీష్ రెడ్డి ఏం తప్పుగా మాట్లాడారని నిలదీశారు. సభలో అందరికీ సమానం హక్కులు ఉన్నాయని చెప్పడం తప్పా అని ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు మరింతగా ఫైర్ అయ్యారు. మొదటి నుంచి దళితులంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపే అన్నారు. ఉద్యమం సమయంలో దళితుడే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి అని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని అన్నారు. అప్పటి నుంచి అడుగడుగునా దళితులను తొక్కే ప్రయత్నం చేశారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యుల కామెంట్స్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు, వాళ్లకు వ్యతిరేకంగా అధికార పార్టీ లీడర్లు నినాదాలు చేసుకున్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో సభను స్పీకర్ వాయిదా వేశారు. వాయిదా



తర్వాత మీడియా పాయింట్ వద్ద కూడా ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే హరీష్‌రావు అవిశ్వాస తీర్మానం విషయం తెరపైకి తీసుకొచ్చారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా సభను నడిపించకపోతే కచ్చితంగా అవిశ్వాస తీర్మానం పెడతామన్నారు. సభ వాయిదా పడిన తర్వాత మీడియాతో చిట్‌చాట్ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు...స్పీకర్‌ను జగదీష్ రెడ్డి అవమానించలేదని మరోసారి స్పష్టం చేశారు. సభ మీ ఒక్కరిది కాదు అందరిదీ అన్నారని గుర్తు చేశారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని తెలిపారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంట్ పదం కానేకాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీదని ఎద్దేవా చేశారు. సభను ఎందుకు వాయిదా వేశారో కూడా అర్థం కాలేదన్నారు. కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడిందని అభిప్రాయపడ్డారు. ఇదే అంశంపై స్పీకర్‌ను కలిసి సభా రికార్డులు తీయాలని కోరామన్నారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన సభ వీడియో రికార్డు అడిగామని తెలిపారు. ఆ వీడియోలు కూడా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఃఖీా ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బ్యాక్ టూ పెవిలియన్

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, .ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన దుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే..ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారటాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగి ఇరవై రోజులు దాటింది. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా, నాలుగు రోజుల క్రితం ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మిగిలిన ఏడుగురి గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వారి జాడను గుర్తించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు, ర్యాట్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, కేరళ క్యాడవర్ డాగ్స్ సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తున్నాయి. ఏడుగురు ఉన్నట్లుగా భావిస్తున్న డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు చేపట్టారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి



-మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్, కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి..**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సింది తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కాదని, చర్చకు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

# రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు

-మొదటిపేజీ తరువాయి

అదుపు చేసి సభా పెద్దగా శాసనసభను క్రమంలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండా చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్‌ను ప్రతిపాదించినప్పుడు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం..**

దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పింది. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పార్టీ పేరు పెట్టింది కేసీఆర్. దేశంలో ఎక్కడా లేనివిధంగా 10 లక్షల దళిత బంధు పథకం ప్రవేశపెట్టింది కేసీఆర్. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. బాబు జగ్జీవన్ రావు కాంగ్రెస్ పార్టీ అవమానిస్తే వారు కొత్త పార్టీ పెట్టుకున్న విషయం కూడా అందరికి తెలుసు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అధీర్ రంజన్ చౌదరి, సోనియా గాంధీ.. ద్రౌపది ముర్మును అవమానించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు..**

స్పీకర్‌కు, శ్రీధర్ బాబుకు బీఆర్ఎస్ పక్షాన శాసనసభ్యులను వెళ్లి వివరణ ఇవ్వడం జరిగింది. జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు అలా మీరు భావిస్తే రికార్డులను చూపించాలని కోరాం. సభ జరగాలి కాబట్టి మా తప్పు ఉన్నట్లయితే మేము క్షమాపణ చెప్పి వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని కూడా చెప్పాము. ఈరోజు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా సభ సమయాన్ని వృధా చేయకుండా ఉండాలని కోరామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం**

ఉరి తీసేటప్పుడు కూడా మీ చివరి కోరిక ఏమిటి అని అడుగుతారు. సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్పు చేయకపోయినా సభలో క్షమాపణ చెప్తామని కూడా చెప్పాము. పథకం ప్రకారం ముందే అనుకొని బీఆర్ఎస్ సభ్యుని సస్పెండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించలేదు..**

స్పీకర్‌పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా ఏక వచనం వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గం. కౌల్ అండ్ శక్దర్ పుస్తకంలో ఎక్కడ కూడా (యు) నీ అనే పదాన్ని నిషేధించలేదు. అయినా సరే మేము ఎక్కడ స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించలేదు. రాహుల్ గాంధీ మీరు చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ ఇదేనా. ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే. ప్రశ్నించే వారిని పగబట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నది. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో మంత్రి శ్రీధర్ బాబు యాక్షన్ నడుస్తుంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

అగ్నిధార

## సంపాదకీయం

# సుంకాలపై రణమా.. శరణమా?

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన నాటినుండీ దూకుడుగా వ్యవహరిస్తూ వాణిజ్య భాగస్వామ్య దేశాలు దిగుమతి సుంకాలు భారీగా తగ్గించకపోతే అమెరికా కూడా దీటుగా ప్రతీకార సుంకాలు విధిస్తుందని బెదిరించడం అనేక దేశాలకు కలవరం కలిగిస్తోంది. అమెరికాను మళ్ళీ గొప్పదేశంగా, ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తామని ట్రంప్ చెప్పడం శ్వేత జాతీయులకు, ఎలాన్‌మస్క్ వంటి ఆయన మద్దతుదారులకు శ్రవణ పేయంగా ఉన్నా సుంకాలపోరు వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తుందేమోనని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ట్రిలియన్ డాలర్ల ద్రవ్యలోటులో ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం కూడా సమస్యలతో సతమతమవుతున్నది. అమెరికాలో ఆదాయపు పన్ను శాఖను అంతర్గత రెవెన్యూ శాఖగా వ్యవహరిస్తారు. ఇప్పుడు విదేశీ రెవెన్యూ శాఖను ఏర్పరచి విదేశీ కంపెనీలు, వాణిజ్య సంస్థలనుండి సుంకాల పెంపుద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించి అమెరికా ఆర్థిక శక్తిని పెంచుతామని ట్రంప్ అంటున్నారు. ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలకు అమెరికా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్‌గా వుంది. అయితే ఇలా ఎగుమతులు చేస్తున్న దేశాలు అమెరికా నుండి వచ్చే వస్తువులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తూ ఆదాయం పొందుతూ, లాభపడుతూ సొంత పరిశ్రమలను కాపాడుకుంటూ అమెరికాకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ఎగుమతిదార్ల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నాయని ట్రంప్ ధ్వజమెత్తుతున్నారు. వివిధ దేశాల నుండి వచ్చే వివిధ రకాల వస్తువులపై వేర్వేరు సుంకాలు విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధమే అయినా ట్రంప్ ఖాతరు చేయడం లేదు. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాలు విధించడం ద్వారా తమ సొంత పరిశ్రమలను రక్షించుకునే వెసులుబాటు ఉండేది. ఆదిలో ధనికదేశాలు వీటిని అంతగా పట్టించుకోలేదు. వర్ధమాన దేశాలలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావడం, రుణసౌకర్యాలలేమి, వడ్డీరేట్లు అధికంగా ఉండటం, కార్మికుల ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వస్తూత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండి సంపన్న దేశాలతో పోటీపడలేవు. అందుకే గతంలో గాట్, ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో బడుగు దేశాలకు అధిక దిగుమతి సుంకాలు విధించుకునే వెసులుబాటు కల్పించాయి. యాంత్రీకరణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సంపన్న దేశాల వస్తూత్పత్తి వ్యయం తక్కువ గనుక ధనిక దేశాలతో పేదదేశాలు పోటీపడలేకున్నాయి. వ్యవసాయేతర వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా తగ్గించాలని, లేదంటే ఆయా దేశాలపై దీటుగా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కే మిగులు ఉన్నందున మన దేశం అమెరికాకు అవసరమైన మరిన్ని వస్తువులను ఎగుమతి చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయవలసి వుంది. ఎగుమతులు పెరగాలంటే అమెరికా సుంకాలు సముచితంగా ఉండాలి. భారత్ దిగుమతి సుంకాలు ఎక్కువగా విధిస్తున్నందున దానికి దీటుగా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో ఉభయతారకమైన రీతిలో సంస్కరణలు చేపట్టి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 2015 నుండి నాలుగైదు శాతం, వ్యవసాయేతర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు 15% పెరిగాయి. అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వాణిజ్యం పెరిగింది. ఏప్రిల్, డిసెంబర్‌లో 45 బిలియన్ల వాణిజ్యం జరిగింది. భారత్‌కు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం, ఐటి సేవల ఎగుమతులు పెరిగాయి. భారత్ 17 శాతం దిగుమతి సుంకాలు విధిస్తుండగా, అమెరికా విధిస్తున్నది 3.3 శాతం. 60 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో అమెరికా తదితర దేశాలకు 30 బిలియన్ స్మార్ట్ ఫోన్‌లే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. అమెరికా గనుక భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచితే మందులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల ధరలు పెరిగి పోటీకి నిలవలేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడం, లే ఆఫ్‌లు, పాక్షిక నిరుద్యోగానికి దారితీయవచ్చు. సానబట్టిన వజ్రాలు, శుద్ధిచేసిన చమురు ఉత్పత్తులు, వాటిలో వాడేందుకు దిగుమతులు ఎక్కువ గనుక పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. అమెరికా నుండి మరింత ముడిచమురు కొనుగోలుపై చర్చలు జరుగుతున్నాయి. ఖరీదైన హార్లీ దేవిడ్సన్ మోటార్ సైకిళ్ళు, బోర్బన్ విస్కీ దిగుమతులపై ప్రధాని మోడీ పర్యటనకు ముందే మన దేశం సుంకాలు తగ్గించి అమెరికాను ప్రసన్నం చేసుకుంది. అమెరికాకు భారత్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఎక్కువ గనుక వాటిపై దిగుమతి సుంకాలు పెంచితే భారత్‌కు నష్టం. అమెరికా పెద్ద సాఫ్టవేర్ కంపెనీలైన ఇవై, ఆక్సెంచర్, ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్, జెన్ ప్యాక్ట్ తదితర కంపెనీలలో వేలాది మంది భారతీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె నగరాల్లో, అమెరికాలోని వివిధ నగరాలలో పని చేస్తున్నారు. భారత్ ఐటి ఇంజనీర్ల సామర్థ్యంపై అమెరికా కంపెనీలకు కొండంత నమ్మకముంది. న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, వర్జీనియా సహా పలు రాష్ట్రాలు, నగరాలలో వేలాది మంది భారతీయులు పని చేస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఎంతో దోహదపడుతున్నారు. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, సూపర్ అధ్యక్షుడిగా పేరొందిన అమెరికా పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ భారత్‌లో వాణిజ్య విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కువ వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలలో 3.3 ట్రిలియన్లతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 2.6 ట్రిలియన్లు, జర్మనీ 1.5 ట్రిలియన్ల వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాయి. నెదర్లాండ్స్, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, భారత్, హాంకాంగ్, దక్షిణ కొరియాలది ఆ తర్వాత స్థానం. వాటికి కస్టమ్స్ సుంకాలను పెంచే శక్తి వుంది. అమెరికా 180 దేశాల నుండి వివిధ వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. అందువల్ల దిగుమతి సుంకాలు పెంచుతామని ట్రంప్ చేసే హెచ్చరికల అమలు సాధ్యం కాకపోవచ్చు. ఈలోగా బెదిరింపుల ద్వారా కొంతైనా ఫలితం సాధించాలని ట్రంప్ ఎత్తుగడ. సేవల ఎగుమతులపై ట్రంప్‌కు అంత పట్టింపులేదంటున్నారు. మన దేశం నుండి మందులు ఔషధాలు, టెలికాం, ఎలక్ట్రానిక్, జౌళి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, కంప్యూటర్లు, ఆటో విడిభాగాలు, జౌళి వస్త్రాల తయారీ యంత్రాల ఎగుమతులు ఎక్కువ. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి అమెరికాలో లేనందున వాటి దిగుమతులు తప్పవు. పూర్తిగా తయారైన వాహనాలపై ప్రస్తుతం భారత్ విధిస్తున్న 125 శాతం సుంకాన్ని 20 శాతానికి తగ్గించాలని అమెరికా డిమాండ్. అలా చేస్తే ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులకు మేలు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల పోరు, వాణిజ్య యుద్ధాలకు సదా సంసిద్ధమని, వెనక్కు తగ్గేది లేదని చైనా ఇప్పటికే స్పష్టం చేసింది. మెక్సికో, కెనడా, చైనా తదితర దేశాలు కూడా ప్రతీకార సుంకాలు విధించాయి. భారత్ కూడా భారీగా సుంకాలు విధిస్తున్నందున దీటుగా చర్యలుంటాయని, మినహాయింపు లేదని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మన వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ హుటాహుటిన అమెరికా వెళ్లి వాణిజ్య మంత్రితో, అధికారులతో వారం రోజులపాటు చర్చలు జరిపి వచ్చారు. ప్రస్తుతం భారత పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తున్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, సహకారాన్ని పెంపొందించుకోవాలని సంయుక్త ప్రకటనలో ఆకాంక్షించారు. గ్రీన్‌లాండ్‌ను, గాజాను కొంటాం, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం, కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేసుకుంటాం అని ట్రంప్ బెదిరిస్తూ, చైనాను కట్టడి చేసేందుకు యత్నిస్తూ భారత్ పై అప్పుడప్పుడూ ఉరుముతున్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, గాజా సంఘర్షణలను ఆపాలనే ఆకాంక్ష, ప్రయత్నాలు మంచివే. చైనా, రష్యాలు ఇప్పుడు ప్రబల శక్తులు. 143 కోట్ల జనాభా గల భారత్ అమెరికాకు అతిపెద్ద మార్కెట్. అలాంటి కీలకమైన భారత్ పై అమెరికా ఆచితూచి వ్యవహరిస్తేనే ఉభయతారకం. మునుపటి అధ్యక్ష ఎన్నికలలో 'అబ్ కీ బార్.. ట్రంప్ సర్కార్' అని ఊదరగొట్టినా డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి బైడెన్ గెలిచారు. ప్రస్తుత పరిస్థితులలో

# రుతు సంబంధమైన పర్వం 'హెూళి'



పండగల ప్రాదుర్భావానికి మూడు ముఖ్య కారణాలుగా కనిపిస్తాయి. ఒకటి మహాపురుషుల జన్మదినాలు. రెండవది గొప్ప సంఘటనలకు స్మృతి చిహ్నాలుగా జరుపుకునేవి. మూడవది రుతువులను బట్టి నిర్వర్తించుకునేవి. హెూళి రుతు సంబంధ పర్వం. ప్రత్యేకించి వసంత రుతువుకు సంబంధించిన పండగ. మాఘమాసపు కృష్ణపక్ష పంచమి అంటే వసంత పంచమి దినాలకే, వసంత రుతువు లక్షణాలు పొడసూపుతాయి. కాగా ఫాల్గుణ పూర్ణిమ నాటికి అవి మరింత ప్రస్ఫుటమవుతాయి. రాగి రంగుతో చిగుళ్ళు, ఆకుపచ్చ రంగుతో పత్రాలు పలు రంగులతో పూలు దర్శనమిచ్చే సమయం. తొలకరి పంటలన్నీ ఇంటికి చేరి, పునాస పంటలన్నీ పంట ముఖాల పసిమితో ఉండే కాలమిది. ఇలా వర్ణోన్మీలనం ఈనాటి రంగులీలకు ప్రాతిపదికగా మారింది. హెూళి పండగను హిందూ దేశంలో వివిధ ప్రాంతాలలో, వివిధ రకాలుగా జరుపుకోవడం కద్దు. హెూలీ పండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లో కూడా వైభవంగా జరుపు కుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. బృందా వనంలో శ్రీకృష్ణుడు గొల్లపడుచు లతో వినోదించిన పూజకు, ఈ పండగకు కొన్ని చోట్ల సంబంధం ఉంది. బాలకృష్ణుని ఊయలలో పరుండచేసి, బుక్కా, గులాల్, ఎర్రపాడి చల్లి పూవులు వేసి, పూజ చేస్తారు. దీనిని డోల జాతరగా పిలుస్తారు. 'డోల' అంటే 'ఊయల', ఫాల్గుణ పూర్ణిమ వసంత సంబంధం. కొందరు ఔత్తరాహికులకు ఫాల్గుణ పౌర్ణమి కడచిన మరుసటి దినం సంవత్సరాది. దక్షిణాపథ వాసులైన కర్నాటక, మహారాష్ట్ర తెలుగు జాతీయులకు మరోపక్షంలో చైత్ర మాసాది ఉగాది. సూర్యుడు మేష రాశిలో ప్రవేశించే దినం తమిళుల వత్సరాది. ఇవన్నీ వసంతరుతు ప్రారంభం లోనే కావడం గమనార్హం. ఫాల్గుణ పౌర్ణమి దినమంతా ఉత్సవ దినమే. రంగులు కలిపిన నీళ్ళు ఒకరిపై ఒకరు చల్లు కుంటారు. ఇలా నీళ్ళు చల్లుకునే క్రీడనే వసంతోత్సవం అంటారు. వసంత కాలంలో వాతావరణం మెలమెల్లగా మారతూ, వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలడం కారణంగా, వాటి నివారణ,. ఉపశమనానికి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని పెద్దలు చెప్పేవారు. పూర్వకాలంలో మోదుగు పువ్వులు తెచ్చి రోట్లో పోసి దంచి, నీళ్ళతో కలిపి చల్లుకునే వారని జానపద పాటల ద్వారా గ్రహింప వీలగు తున్నది. మోదుగు పువ్వును దంచి శీతల కషాయం చేసి, చల్లు కోవడం వైద్య ప్రక్రియలో భాగమై, ఆరోగ్య వర్ధక మవుతుంది. మోదుగను సంస్కృతంలో 'పలాశ' అంటారు. బ్రహ్మచర్య వ్రత దీక్షితుడైన ఉపవీతుడైన వటునకు దండధారణ, పలాశ వృక్ష ఛాయలో ఉపనయన కార్యకలాపం, పలాశ పత్రాలతో కుట్టిన విస్తట్లో భోజనం ఆచరణగా ఉంది. వసంత కాలంలో ఎటువంటి వారికైనా కామోద్దీపనం కలగడం సహజం. కామాన్ని అదుపులో ఉంచుకొనుటకు మోదుగ ఆమోఘ సాధనం. ఉద్రేకాన్ని అణిచే ఉచిత వైద్య ప్రకియ ఇది. ఏప్రిల్ 1వ తేదీ క్రైస్తవుల "ఆల్ ఫూల్స్ డే"కు భారత దేశ హెూలీ వేడుకలకు పోలిక లున్నాయి. ఇది వసంతోత్సవం, గ్రామీణ క్రీడలు, ప్రేమ కలాపాలకు సంబంధించింది. యూరోపియన్ల అల్లరి చిల్లరి చేష్టలకు, హిందువుల బుక్కా, గులాల్, రంగునీళ్ళు చల్లుకోవడం, చిమ్ముకోవడం, వేళాకోశాలు చేసు కోవడాలకు దగ్గరి పోలికలు ఉన్నాయి. వేళాకోళాలు, ఆనందంలో మునిగి తేలడాలు అతిశయంగా ప్రదర్శితం అవుతూ, యువత ఇంటింటికీ తిరిగి పండగ ఖర్చులకు మామూళ్ళు దండుకునే కార్యక్రమం ఎక్కడా చూసినా దర్శనమిస్తున్నది.

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు



అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమా లను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయ కారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీ యులు అయినారు... త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు. త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాల పై, ఉపనిషత్తులపై ఆయన కున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తిసంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్యదంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మిం చారు. అయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలు గు బ్రాహ్మణులు. త్రిలింగ వైదీకులు. అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువా రూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి, శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహా లను పూజిస్తూ, ,"ఉంఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాము నిపై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయసులో, పార్వతి అనే యువ తిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడా రు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది, ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మనమడు చిన్నతనంలోనే మృతి చెందడంతో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణ య్య శిష్యరికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు. త్యాగరాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగయ్య గొప్ప తనాన్ని గుర్తించిన గురువు, తంజా వూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానించాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖము"ని భావించి, త్యాగ య్య అన్నింటిని తిరస్కరించారు. సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదా రాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయా లు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు. "రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వ గాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలోక నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే" స్వయంగా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, ఆ సందర్భంలోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అనుగ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800కీర్తనలు గావించాడు. మంత్రోపదేశం తో "స్వర్ణార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహ స్యార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపంచికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తిం చారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది. "జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ,)", అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో" ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధానంగా తమిళనాడు లోని తంజావూరు జిల్లా తిరువయ్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణా న, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించా రు. ఆయన శిష్యగణం అక్కడే సంస్మరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉమయాల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరు ద్ధరణ గావించారు. 1905లో త్యాగయ్య వర్ధంతి దినాన తిరువ య్యూరులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధ నోత్సవాలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలోనే సకల కళా నిలయమైన ధర్మపురి క్షేత్రంలో దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏటా త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దేవస్థాన ఆస్థాన సంగీత విద్వాంసులు రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు సంగీత రత్న, కొరిడే నరహరి శర్మ ఆధ్వర్యంలో, మార్చి 14న ప్రారంభించ బడి, 16 వరకు రాష్ట్రంలోని లబ్ద ప్రతిష్టులు అయిన కళాకారులచే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 13 :** మందమర్రి ఏరియ,జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మందమర్రి ఏరియా లో ని ఆర్కే ఓసిపి కాలరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుదీర్ జక్కులవార్ మందమర్రి ఏరియా నుండి జీడికే -1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.ఎం జి.దేవేందర్ మరియు ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ,ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు,ఈ సందర్భంగా సుదీర్ జక్కులవార్, మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం మరియు అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

## జి.ఎం కార్యాలయంలో.. సమీక్ష సమావేశం



**అగ్నిధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 13 :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ యొక్క సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో..ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్,ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎం.డి ఖాదిర్,పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, మరియు సంబంధిత సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలి

### మందమర్రి ఎస్ ఐ రాజశేఖర్.



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మార్చి 13 :** హెూలీ పండుగ సందర్భంగా.. ప్రజలకు ఎస్ఐ రాజశేఖర్ ప్రజలకు సూచనలు చేశారు.ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.హెూలీ వేడుకల్లో పాల్గొనే వారు..ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పండుగను జరుపుకోవాలని అన్నారు. హెూలీ పేరుతో..రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని సూచించారు. మద్యం సేవించి రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేసినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్పూర్ మండల కేంద్రంలో కవయిత్రి మొల్ల585జయంతి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం కు కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు చిలువేరి రాజకుమార్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాజీ బోనాల వెంకటస్వామి టిఆర్ఎస్ నాయకులు నీలం బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం నాయకులు చెప్పాల సమ్మయ్య చిగురు రవి ఇరుగు రాల కుమార్ కాసూరి నాగరాజ్ చిప్ప రాజ్ కుమార్ రాజ మహేందర్ సాన సురేష్ అభ్యంగుల శివాజీ తదితరులు పాల్గొన్నారు

# 60వ క్రీడా వార్షికోత్సవం

**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మార్చి 13 :** తేది:12, మార్చి బుధవారం సాయంత్రం,6 గంటలకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..60వ క్రీడా వార్షికోత్సవం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్,( ప్రెసిడెంట్ ఆఫ్ (డబ్ల్యూ పి ఎస్ జి ఏ) మందమర్రి ఏరియా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగరేణి సంస్థ సి ఎం.డి బలరాం ఆదేశాల మేరకు,సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు.ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు.అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులకు,క్రీడాకారులకు, సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో.. సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియా, రమేష్ సీ.ఎం.ఓ ఏ.ఐ ప్రెసిడెంట్ మందమర్రి ఏరియా, మైత్రేయ బందు డి.వై.పి.ఎం (చీఫ్ కోఆర్డినేటర్ డబ్ల్యూ పిఎస్ %డ% జి ఏ ఎం .ఎం ఏరియా), ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ కేకే -5)క్రీడల గౌరవ కార్యదర్శి, డబ్ల్యూ పిఎస్ %డ% జి ఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ,శాఖ శ్రీను జనరల్ కెప్టెన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## హెూలీ పండుగను బాధ్యతగా జరుపుకోవాలి



**అగ్నిధార న్యూస్ కరీంనగర్:** . శుక్రవారం జరుపుకోనున్న హెూలీ పండుగను సురక్షితంగా మరియు బాధ్యతతో జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఒక ప్రకటనలో తెలిపారు హెూలీ పండగ ను ప్రశాంత వాతావరణం లో జరుపుకునేలా ప్రజలకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పోలీసు శాఖ తరపున కొన్ని సూచనలు జారీ చేశారు చర్మానికి పర్యావరణానికి హానికరం కలిగించే రంగులను వాడరాదని ఇతరులపై బలవంతముగా రంగులు పూయరాదు, శారీరక లేదా మానసిక వేధింపులకు గురి చేయడం తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజా స్థలాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం. చేయరాదు ఏదైనా అత్యవసర పరిస్థితులలో100 డయల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## టిఆర్ఎస్ డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షునికి సత్కారం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను బాల్య మిత్రులు ఘనంగా సత్కరించారు.మంగళవారం గోదావరిఖని లో జరిగిన కార్యక్రమంలో ఆనంద్ బాబు చిన్ననాటి క్లాస్ మెట్స్ శాలువా కప్పి సత్కరించారు.పూలమాల వేసి జ్ఞాపిక బహుకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. చాలా ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలుసుకోవడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.డాక్టర్ గా కొనసాగుతూ రాజకీయాలలో ఉంటూ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం అభినందనీయమన్నారు.ఆనంద్ బాబు రానున్న రోజుల్లో మరింత పెద్ద పదవులలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ బాబు మిత్రులు బొడ్డు పెల్లి రాజమౌళి,వుల్లి మొగిలి,అంజన్ కుమార్,జల్ల కుమారస్వామీ,పాషా, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ రూరల్:** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంతో కనుకుల ఏఈ దామోదర్ రావు గురువారం సిఎండి ఆదేశాల మేరకు మండలంలోని సుద్దాల గ్రామంలో కరెంట్ అధికారులు తో పొలం బాట పట్టారు ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా పలు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు అంతేకాకుండా ట్రాన్స్ఫార్మర్లు ఎర్త్.తదితర సమస్యలను రైతుల పొలాల వద్దకు వెళ్లి సందర్శించినట్లు ఏ ఈ అన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన కనుకుల సెక్షన్ కార్యాలయ పరిధిలోని తనకు గాని విద్యుత్ అధికారులకు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రాజేశం,రమేష్, లైన్మెన్ ఐలయ్య, కుమార్, జేఎల్ఎం పృథ్వీరాజ్ ,నరేష్, రాధాకృష్ణ, రంజిత్, ఆజాద్. తో పాటు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ .కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సాహాలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక మాట్లాడుతూ విద్య వలన వివేకం వస్తుందని జ్ఞానం పెంపొందుతుంది కాబట్టి విద్యార్థులంతా చక్కగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు విద్యార్థులంతా తమ అనుభవాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య కోసం ల్యాప్టాప్ సహాయం

### జిల్లా కలెక్టర్ కోయ హర్ష.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఉన్నత చదువుకు తోడ్పడేందుకు ల్యాప్టాప్ అందించడంలో మీ సహాయాన్ని మరువలేము అని విద్యార్థిని శ్రీజతోపాటు తబితా ఆశ్రమ నిర్వహకులు వీరేంద్ర నాయక్ లు అన్నారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ.. జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నానని వాటిని అధిగమించి మంచి భవిష్యత్తును సృష్టించుకోవాలని నిశ్చయించుకున్నానని, నేను 8వ తరగతి చదువుతున్నప్పుడు నాన్న వేధింపుల కారణంగా మా అమ్మ తన ప్రాణాలను తీసుకెళ్ళిందని, ఈ అట్టి సంఘటన నా సోదరిని నన్ను బలహీన స్థితిలోకి నెట్టిందన్నారు అదృష్టవశాత్తూ, మా తాతలు పేదరికంతో పోరాడుతున్నప్పటికీ ప్రేమ , మద్దతునిస్తూ మమ్మల్ని వారి సంరక్షణలో తీసుకున్నారని తెలిపారు.వారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా, నేను 8వ తరగతి నుండి నివసించిన తబితా ఆశ్రమంలోనే ఉంటూ చదువుకుంటూ స్టేషనరీ, ఫీజులు ఇతర నిత్యావసర వస్తువులతో సహా నా అన్ని అవసరాలకు ఆశ్రమమే వెన్నెముకగా మారిందన్నారు. ఆలా ఎన్ని కష్టాలు ఎదురైనా 10వ తరగతిలో 10 జీపీఏ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 983/1000 మార్కులు సాధించి చదువులో రాణించాను. ఈ విజయాలు నాకు జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిమ్మాపూర్, కరీంనగర్లో అడ్మిషన్ పొందాను , అక్కడ నేను ప్రస్తుతం బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్) 2వ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్సి-ఏఐఎంఎల్)లో చదువుతున్నాను. అయినప్పటికీ, నా విద్యా ప్రయాణం సవాళ్లు లేకుండా లేదు. కాలేజీలో చేరిన తర్వాత, మా నాన్న హఠాన్మరణంతో సహా నా కుటుంబ పరిస్థితుల కారణంగా నేను ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఫలితంగా, నేను నా 1-1 1-2 సెమిస్టర్లలో కాలేజీకి హాజరు కావడంలో సక్రమంగా లేను, ఇది నా పనితీరును ప్రభావితం చేసింది మరియు తక్కువ జిపిఏకి దారితీసిందని, మెరుగుపడాలని నిశ్చయించుకుని, నేను 2-1 సెమిస్టర్ నుండి నా చదువులపై మళ్లీ దృష్టి సారించాను. నేను నా కోర్సులో పురోగమిస్తున్నప్పుడు, సి పైథాన్ తో పాటు జావా వంటి కోడింగ్ భాషలను నేర్చుకోవడంతోపాటు మినీ ప్రాజెక్ట్లు, రియల్-టైమ్ రీసెర్చ్ ప్రాజెక్ట్లు ఇతర విద్యాపరమైన అవసరాలపై పని చేయడానికి ల్యాప్టాప్ కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను నేను గ్రహించానని, కాబట్టి, ల్యాప్టాప్ కావాలి అని కోరిన వెంటనే జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష నూతన ల్యాప్ టాప్ ఇవ్వడంలో వారి సహాయాన్ని నేను జీవితంలో మర్చిపోలేను అని పేర్కొన్నారు. నా చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి, నా కోడింగ్ నైపుణ్యాలను పెంపొందించడానికి మంచి ఉద్యోగాన్ని పొందే అవకాశాలను పెంచడంలో జిల్లా కలెక్టర్ సహాయం మరువలేనిది అన్నారు. నాకు అమ్మ అయిన నాన్న అయినా నాకు తబితా ఆశ్రమమే అని శ్రీజ కంట తడి పెట్టుకున్నారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష శ్రీజ కు ల్యాప్ టాప్ అందించినందుకు రామగుండం నియోజవర్గ స్వచ్ఛందా సంస్థల ఐక్య వేదిక తరుపున వారికి అభినందనలు తెలిపారు.

# రాములన్న పోరాట స్ఫూర్తితో పోరాటాలు

## ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు దివంగత యు.రాములు స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ పిలుపునిచ్చారు.గోదావరిఖని గాంధీ నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో గురువారం రాములన్న 21వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రాములన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రాములన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఐఎఫ్టీయూ నాయకత్వంలో వివిధ హోదాలో పనిచేశారని,సంఘటిత,అసంఘటిత,పేద ప్రజల,కార్మిక వర్గ ప్రయోజనాలు వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాడన్నారు.ఈ క్రమంలో రాములన్న హత్యకు గురయ్యాడన్నారు.కార్మిక వర్గ పోరాటాలు ఉన్నంతకాలం రాములన్న పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుందన్నారు.20 సంవత్సరాల క్రితం మున్సిపల్ టీ జంక్షన్ సమీపంలో నిర్మించిన రాములన్న స్థూపాన్ని అకారణంగా మున్సిపల్ అధికారులు తొలగించడం బాధాకరమన్నారు.తొలగించిన స్థూపాన్ని మున్సిపల్ అధికారులు వెంటనే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో స్థూప నిర్మాణం జరిగే వరకు మున్సిపల్ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్న క్రమంలో రాములన్న వంటి నాయకులు లేకపోవడం సంస్థకు,కార్మిక వర్గానికి తీరని లోటన్నారు.సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏ.వెంకన్న,చిలుక శంకర్,ఈ రామకృష్ణ,ఐ.రాజేశం, మేరుగు చంద్రయ్య,ఇ.రాజేందర్,కొల్లూరి మల్లేశం,బి.బుచ్చయ్య, భూషణం, డి.బుచ్చమ్మ,ఎం కొమరయ్య,డి.రాజమౌళి,ఎడ్ల రవికుమార్, గుండు రాజయ్య,ఎస్ ప్రసాద్, ఐ సాంబయ్య, దుర్గం పోచయ్య, నారాయణ,కాంపెల్లి మల్లేశం,అవినాష్ పాల్గొన్నారు.



# సీఎం ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాదులో జరుగుతున్న సిఎల్పీ సమావేశాల సందర్భంగా సీఎంను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అవసరమైన నిధుల విషయం సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు,నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల పై వివరించినట్లు తెలిపారు.ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

# కవితను కలిసిన కోరుకంటి



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. గురువారం అసెంబ్లీ టిఆర్ఎస్ఎల్పి కార్యాలయం లో కవితను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్చం అందజేశారు.

# ఎమ్మెల్యే పై అనవసరపు నిందలు వేస్తే ఊరుకోం

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం
## కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల

**అగ్ని ధార న్యూస్,(రామగుండం) :** రామగుండం నియోజకవర్గాన్ని చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,టిఆర్ఎస్ నాయకులు కౌశికహరి అనవసరపు నిందలు వేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హెచ్చరించారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంతానికి ఏమి చేయకుండా పనిచేస్తున్న ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిన్నర కాలంలో రూ.వందల కోట్ల నిధులను ఈ ప్రాంతానికి తీసుకు వచ్చారని గుర్తు చేశారు.సింగరేణి,ఆర్ ఎఫ్ ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఒప్పించి సిఎస్ఆర్ నిధులను ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.గతంలో సిఎస్ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తుంటే ఏనాడు నోరు మెదపని చందర్ ఇప్పుడు మాట్లాడడంలో అర్థం లేదని కొట్టిపారేశారు.ప్రతిపక్షంగా తగిన సలహాలు సూచనలు అందిస్తే తాము స్వీకరిస్తామని,అనవసరపు ఆరోపణలు చేస్తే తిప్పి కొడతామని స్పష్టం చేశారు.ఈ ప్రాంత అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని రాజేష్ మరోసారి సవాల్ విసిరారు.పోచమ్మ గుడిలో ప్రమాణాలు చేసినంత మాత్రాన వాస్తవాలు బయటికి రావని,తమపై ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు,పెద్దల్లి ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్,ముస్తఫా,గట్ల రమేష్,నాయని ఓదెలు,సతీష్,శంకర్ పాల్గొన్నారు.




# సమాజ రక్షణకు ప్రతి ఒక్కరు సైనికుడై పనిచేయాలి

## సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సమాజ రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ సమతా సైనికులై పనిచేయాలని సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల – నగేష్ లు అన్నారు. ఈ మేరకు గురువారం సమతా సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోనీ వారి నివాసంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 13 మార్చ్ 1927 సమతా సైనిక దళ్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. అది అణగారిన ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకొని, ఆపద సమయంలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉండే వారే సమతా సైనిక్ దళ్ సభ్యులని తెలిపారు, సమతా సైనికులు సమాజంలోని ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసి అందరిలో చైతన్యం కల్పించాలని తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడుల, అత్యాచారాల నుండి విముక్తి కల్గించడానికి పనిచేయడానికి బహుజన యువకులు తమకు తాము ఒక సైన్యాన్ని సిద్ధ చేసుకోవాలని పిలుపునిచ్చారు , అప్పుడే దుండగుల దాడుల నుండి సమాజాన్ని రక్షించగలుగుతామని తెలిపారు. యువత ముందుకు వచ్చి అందరికి భారత రాజ్యాంగం హక్కులు రిజర్వేషన్లపై విద్యపై చైతన్యం కల్గించాలని కోరారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చిన వాళ్లమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎస్టీపీసీ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్, ప్రధార కార్యదర్శి చీమల ఆనంద్, సభ్యులు జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, మేరు కుల సంఘం జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తలకొండపల్లి మండల ప్రజలకు హోలి పండుగ శుభాకాంక్షలు



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హోలీ పండుగ జరుపుకునే తలకొండపల్లి మండల మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీ హోలీ పండుగ సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.మీ అందరి జీవితాల్లో రంగులు మరియు ఆనందం నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ హోలి వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు మీ కుటుంబంతో కలిసి హోలిని ఆనంద జీవితం సాగాలని కొత్త కొత్త రంగుల ప్రపంచ కలలను సాకారం చేసుకోవాలని వారు కోరారు.హోలీ పండుగ సందర్భంగా మరో సారి ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# హెచ్ఎండీఏ పరిధిలోకి నాలుగు మండలాలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని 4 మండలాలు హెచ్ఎండీఏ పరిధిలో కలుపుతూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలోని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ మండలాలను హెచ్ఎండీఏలో కలిపారు. గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న ఈ మండలాలు రంగారెడ్డి జిల్లాలో కలిపారు. ఇప్పుడు హెచ్ఎండీఏ పరిధిలో కలపడంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నియోజక వర్గ ప్రజలకు హోలి పండుగ శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గ మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీ హోలీ పండుగ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మీ అందరి జీవితాల్లో రంగులు మరియు ఆనందం నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ హోలి వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు మీ కుటుంబంతో కలిసి హోలిని ఆనంద జీవితం సాగాలని కొత్త కొత్త రంగుల ప్రపంచ కలలను సాకారం చేసుకోవాలని వారు కోరారు. హోలీ పండుగ సందర్భంగా మరో సారి ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు వారు తెలిపారు.

# హోలీ పండగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం

## హోలీ .రంజాన్ మాసం ఒకే సారి ఉన్నందున పిస్ కమిటీ సమావేశం

**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి) :** జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలలు, గ్రామాలల్లో శుభోదయం. రేపటి హోలీ పండుగ మరియు రంజాన్ మాసం లో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండడం కొరకు జయరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టణంలో సర్వమత సమ్మేళనంతో పట్టణంలో శాంతి నెలొల్పాలనే విషయం లో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది. పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఇట్టి సమావేశానికి పట్టణంలోని వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులు హాజరు కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఉద్దేశించి డిఎస్పీ కే. రామ్మోహన్ రెడ్డి మరియు పట్టణ సీఐ శివలింగం పట్టణ ఎస్ఐ కాశీనాథ్,కోహిర్ ఎస్ఐ సతీష్ మాట్లాడడం జరిగింది.



# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదారాబాద్ లోని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మ దిన%శీ% సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ,తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంబించిన ఎంపీడీవో వెంకట్ రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు సహకారం తో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎస్ సి సబ్ ప్లాన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. డ్రైనేజ్ పనులను ఎంపీడీవో వెంకట్ రాములు, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట్ రాములు మాట్లాడుతూ,మండలంలోని అన్ని గ్రామాలలో సి సి రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి చేయడం జరిగింది అని అన్ని గ్రామాలలో పూర్తి చేయడం లక్ష్యం అన్నారు.అదేవిధంగా పనులను నాణ్యత తో చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో, పంచాయతి కార్యదర్శి తిరుపతి గౌడ్, దేవాలయ చైర్మన్ రవిగౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎముక రవి, ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, నాయకులు పెరుమాళ్ళ శ్రీశైలం, ఎదురుశెట్టి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ -100 పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**– రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి తెలిసిన – సిఐ బి.రాజు**

**అగ్నిధార న్యూస్ మంథని :** రామగుండం పోలీస్ కమీషనర్ అదేశాల మేరకు మంథని ఎస్సై డి.రమేష్ ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామంలో ప్రజలకు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సి సి కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ రాజు మాట్లాడుతూ.... గ్రామం లో ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకొని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 కు కాల్ చేయలని దగ్గరలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధి లోని వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు . ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్ -100 ను ఉపయోగించుకోవాలని సూచించారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని , చిన్న చిన్న రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు. హెల్మెట్ లేకుండా , డ్రైవింగ్ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చెదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సి సి కెమెరాలను కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు ముందుకు రావాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించి ఎన్ అర్ సి పి ( నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ) లో ఫిర్యాదు చెయ్యాలని, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం) ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్ లకు స్పందించవద్దు అని,ఏవైనా తక్కువ రేట్లకు వస్తయంటే నమ్మి మోసపోవద్దు అని, బ్యాంకు ల నుండి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి అనిగాని ఫోనే చేసి మొబైల్ ఓటీపి అడిగితే చెప్పవద్దు అని, బ్యాంకు వారు ఎప్పుడు ఫోనే చేసి ఓటీపి వివరాలూ అడగరు అనీ విషయన్ని గుర్తించాలని అన్నారు.దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు అని, గ్రామం లో ఎవరైనా గంజా, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరపరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు.



# అవాస్తవ ఆరోపణలు ఖండిస్తున్న...

**భూమి అమ్మిన వ్యక్తి లావణ్య కాదు కొన్న వ్యక్తిని నేను కాదు.**
**ఎందుకు ఇంత రాద్ధాంతం.**
**ఉద్దేశపూర్వకంగా పరువు నష్టం కలిగించడమే ఆమె లక్ష్యమా..?**
**రంగాపూర్ పంచాయితీ కార్యదర్శి గుమ్మడి సదయ్య ఆవేదన...**

**అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లి క్రైమ్ ) :** కరీంనగర్ జిల్లా,చొప్పదండి మండలం, కొలిమికుంట గ్రామంలో భూవ్యవహారంలో కరీంనగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సిరిపురం లావణ్య పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం చేసిన ఆరోపణలు అవాస్తవమని పెద్దపల్లి మండలం రంగాపూర్ పంచాయితీ కార్యదర్శి గుమ్మడి సదయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన భార్య రాజేశ్వరిపై ( ఆమెతల్లి ) కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన భూమిని, అంతకు ముందే మరొకరికి విక్రయించి పట్టా చేయకుండా నానా ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఒకే భూమిని ఇద్దరికీ అమ్మి డబ్బులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నా భార్య కొనుగోలు చేసిన భూమి వివాదం కోర్టు కేసులో ఉందని అన్నారు. కోర్టు కేసు నడుస్తుండగా ప్రభుత్వ ఉద్యోగినైన నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ కొందరు వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు సంబంధించిన భూవివాదాన్ని కోర్టులో తేల్చుకుంటుందని, అందులో నాకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు కావాలనే తనపై కక్ష్య పూరితంగా కరీంనగర్ నుండి వచ్చి పెద్దపల్లిలో ప్రెస్ నోట్ ఇవ్వడమే కాకుండా అధికారులకు పిర్యాదు చేయడంలో మతలబు ఏమిటో అర్థం అవుతోందని అన్నారు. భూ ఆక్రమణపై తనకు సంబంధం లేదని చెప్పారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకురాలుగా చెప్పుకుంటున్న లావణ్య భూ పట్టాదారు కాదు, తను అమ్మిన వ్యక్తి కాదు, నేను భూమి కొన్న వ్యక్తినీ కాదు, అయినా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ ఉద్యోగినీ అయినా నాపై ఇలాంటి సంబంధంలేని ఆరోపణలు చేయడం వేధింపులకు గురించి వేయడం, ఎంతవరకు సమంజసం అని అన్నారు.

# పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**కోరుట్ల :** కోరుట్ల,మెట్ పెల్లి పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ ఆర్ ఎస్ ఫీజు వసూలు పూర్తి చేయడానికి పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు.గురువారం కోరుట్ల పట్టణంలో అత్యధికంగా ఇంటి పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను కలెక్టర్ సందర్శించారు, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కోరుట్ల పట్టణంలో 80 శాతం ఇంటి పన్ను వసూలు అయిందన్నారు .సెప్టెంబర్ 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ ఉపయోగించుకొని అందరూ ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించి రెగ్యులర్ చేసుకుంటారో వారికి సర్టిఫికెట్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పట్టణంలో 46 మంది ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించబడిందని, మిగిలిన వారిని కూడా ఫాలో అప్లోడ్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం ? 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు స్పష్టంగా తెలియజేసారు. అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ ఆస్తి పన్నులు మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.100 శాతం పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని అర్బన్ ప్రైమరీ యూపీహెచ్ఎస్సీ, హెల్త్ సబ్ సెంటర్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల త్వరితగతిన పూర్తి చేయాల్సిన పనుల నిర్వహణనుకలెక్టర్ పర్యవేక్షించారు.అలాగే మెట్ పల్లి పట్టణ శివారులో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ స్థలం సేకరణ పనులను ఆర్వో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ప్రజలకు అనుగుణంగా ఉండే స్థలంలో నిర్మాణం చేపట్టాలని అధికారులకు.కలెక్టర్ వెంట, ఆర్డీవోలు, జివాకర్ రెడ్డి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్లు, రామకృష్ణ మోహన్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.



# హోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి

**ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు,మహిళల పట్ల మర్యాదగా ఉండాలి**

**జగిత్యాల :** హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. హోలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ , డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని ఎస్పీ సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని




# మృతుడి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటం



**ఉప్పల, గంప ట్రస్ట్ ద్వారా రూ, 5000/-వేల ఆర్థిక సహా యం అందజేత**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల మండలంలోని వాసుదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల చెన్నారంతాండా చెంచు కాలనీకి చెందిన చెంచు పుల్లయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లచ్చిరాం నాయక్ తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అతని కుమారులు శివ, రాజు, బన్నీలకు మనోధైర్యాన్ని కల్పించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా తరపున రూ.3000/- గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2000/- చొప్పున రూ, 5000/- వేల ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కడ్తాల మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ, ఉప్పల వెంకటేష్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుమన్, మాజీ ఉప సర్పంచ్ ధముడు నాయక్, డాక్యా నాయక్, రాజేందర్ నాయక్, కృష్ణ, జగ్రామ్, గోరియ నాయక్, హరికిషన్, చత్రు నాయక్, జంగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ భీమ్ దీక్ష గోడ పత్రిక విడుదల



**ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** స్వేరోస్ పవిత్ర మాసం భీమ్ దీక్ష మార్చి 15 న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగే కార్యక్రమం భీమ్ దీక్ష గోడ పత్రికను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మరియు ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మరియు స్వేరో నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు దిద్దల శివకుమార్ నాయకులు, బండగల్లచందు , అశ్విన్ కుమార్ కొమ్ము కిరణ్,దోబ్బల భాస్కర్, బద్ది రాజు, కొప్పు మహేష్, గుద్దేటి శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

# మార్చి నెలలో నగరపాలక సంస్థలు అన్ని కౌంటర్లు పనిచేస్తాయి





**నగర పాలక సంస్థ అన్ని సెలవు దినాలలోని కౌంటర్లు యధాతధంగా పని పనిచేస్తాయి**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం 2024-25 ముగియనున్న నేపథ్యంలో ప్రజలు పన్నులు చెల్లించడానికి వీలుగా ఈ నెలలో అన్ని సెలవు దినాల్లోనూ నగర పాలక సంస్థ కార్యాలయం లోని కౌంటర్లు యధాతధంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ నెల 31 లోగా ఆస్తి పన్ను లు , నల్లా బిల్లులు , లైసెన్స్ రుసుంలు వార్డు అధికారుల వద్ద చెల్లించే సౌలభ్యంతో పాటు మీ సేవా కేంద్రాల్లో , మున్సిపల్ వెబ్ సైట్ ( %వఎబఅఅఎఅజూఖశ్రీ.వశ్రీఖఅస్త్రఖ.స్త్రశీజ.ఱఅ% ) ద్వారా ఆన్ లైన్ లోనూ డిజిటల్ పేమెంట్ ఇంటి వద్ద నుండి కూడా చేయవచ్చని తెలిపారు. కావున పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను బకాయదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది





ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది. రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ - అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు. చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ - అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400-500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.



దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

## రాజా సాబ్ ఆడియన్స్‌కు రేర్ ఎక్స్ పీరియన్స్?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు. ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని మేకర్స్ ఊరిస్తున్నారు తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయట్లేదు. ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింటెడ్ గా ఉన్నారు. రాజా సాబ్ సెప్టెంబర్ రిలీజ్ అని కొందరు అంటుంటే దసరా బరిలో దిగుతుందని కొందరు చెబుతున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి. రాజా సాబ్ తో పాటుగా ప్రభాస్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ని కూడా షూటింగ్ చేస్తున్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ అవుతుందని తెలుస్తుండగా ఫౌజీని నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com